# ఎరువులు, విత్తనాల షాపులు తనిఖీ



లింగసముద్రం పెన్ పవర్, అక్టోబర్ 29

మండల కేంద్రమైన లింగసముద్రంలో ఎరువులు విత్తనాలు పురుగుమందుల షాపులను మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ ఆకస్మికంగా తనిఖీ ఇతనికీలో స్టాక్ రిజిస్టర్ బిల్లు పుస్తకాలు విత్తనాలు స్టాకును తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని విత్తనాల మొలకలు సరిగా లేనప్పుడు వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు. విత్తన లైసెన్స్ లేకుండా సరైన పత్రాలు లేకుండా ఎవరైనా విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెన్ పవర్ — 10 YEAR ANNIVERSARY 2014 - 2024
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు



# సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు





**బాసే ఆఫీస్ కి వారానికి ఒక్కసారే వచ్చేది..!**

**కింది స్థాయి సిబ్బందినీ అడిగే వారు ఎవరు..?**

**మధ్యాహ్నం 12 గంటలు దాటిన కార్యాలయానికి రాని సిబ్బంది**

**కొరవడిన పర్యవేక్షణ.**



పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 29

పుల్లల చెరువు రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10.30 గంటలకే విధులకు హాజరు కావాల్సి ఉండగా గంటల తరబడి ఆలస్యంగా వస్తున్న పట్టించుకునే వారే లేరు. కార్యాలయం బాసే ఆఫీస్ కి వారానికి ఒక్కసారే వస్తే సిబ్బంది టైంకి ఎలా వస్తారని భావిస్తున్నారు.అంటూ ప్రజలు చమత్కారంగా అపహాస్యం చేస్తున్నారు.పై అధికారే ఆలస్యంగా వస్తుండటంతో సిబ్బంది వారినే అనుసరిస్తున్నారు. తరచూ విధులకు ఆలస్యంగా వెళుండటంతో కార్యాలయాల వద్ద ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు. తహసీల్దార్ కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటల దాటిన అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కాలేదు. కుర్చీలు ఖాళీగా కనిపిస్తూ దర్శనమిచ్చాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా వారి సమస్యలు వినేవారు లేకపోవడంతో చేసేదేమీ లేక నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు అవుతున్న మండల రెవెన్యూ కార్యాలయం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని,కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కొమరోలు పీహెచ్సీలో ఏర్పడిన మెడికల్ ఆఫీసర్

# పోస్ట్ ఖాళీలో లేడీడాక్టర్‌ను నియమించాలి

**ఏడు సంవత్సరాలుగా ఖాళీగా ఉంటున్న లేడీ డాక్టర్ పోస్టు.**

**లేడీ డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న మహిళా రోగులు .**

**ఆసుపత్రికి వస్తున్న మహిళా రోగులకు సేవలు అందిస్తున్న స్టాఫ్ నర్సులు.**

**మొన్నటి వరకు రెండు డాక్టర్ పోస్టులలో మేల్ మెడికల్ ఆఫీసర్ లే పనిచేశారు.**

**రెండవ మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తున్న అశోక్ నెల్లూరు జిల్లాకు బదిలీ.**

**ఖాళీగా ఏర్పడిన మెడికల్ ఆఫీసర్ పోస్టులో లేడీ మెడికల్ ఆఫీసర్ ను నియమించాలని ప్రజల విజ్ఞప్తి.**




కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 29

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పడిన రెండవ మెడికల్ ఆఫీసర్ పోస్టులో లేడీ డాక్టర్ ను నియమించాలని మహిళా రోగులు తోపాటు మండలంలోని ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నారు. కొమరోలు మండలంలో కొమరోలు లో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాజుపాలెంలో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తున్నాయి. అయితే రాజుపాలెం లో గల రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టులలో ఇద్దరు మహిళా డాక్టర్లు పనిచేస్తుండగా, మొదటి వరకు కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇద్దరూ మేల్ మెడికల్ ఆఫీసర్లు పనిచేస్తూ వచ్చారు .కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఉండగా వాటిల్లో గతంలో ఒక పోస్టులో మేల్ మెడికల్ ఆఫీసర్, రెండవ పోస్టులో లేడీ మెడికల్ ఆఫీసర్ పనిచేస్తూ వచ్చారు. అయితే గత ఏడు సంవత్సరాలుగా రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టుల్లో కూడా మేల్ మెడికల్ ఆఫీసర్ లే పని చేస్తున్నందువల్ల ఆసుపత్రికి వచ్చే మహిళా రోగులు అసౌకర్యానికి గురువుతో వచ్చారు. అయితే రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు లేడీ మెడికల్ ఆఫీసులలో ఒకరిని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేయాలని, అలాగే కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు మేల్ మెడికల్ ఆఫీసర్లలో ఒకని రాజుపాలెం కు బదిలీ చేయాలని కొమరోలు మండలంలోని మహిళా రోజులు ప్రజలు గత చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. అంతేకాక పలువురు ప్రజాప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేశారు .అయితే మెడికల్ ఆఫీసర్ల పరస్పర బదిలీలు జరగలేదు. కొమరోలు లోని ఆరోగ్య కేంద్రానికి సాధారణ రోజుల్లో కూడా రోజుకు సగటున 150 నుంచి 200 మంది రోగులు వస్తున్నారు. వీరిలో సగానికి పైగా మహిళా రోగులే వస్తున్నారు. ఇక సీజన్లో ఓపి సగటున రోజుకు 300 వరకు కూడా చేరుతున్నది .కాగా కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తున్న అశోక్ ను ఇటీవల నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. దీనితో కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక మెడికల్ ఆఫీసర్ పోస్టు ఖాళీ అయ్యింది .సదరు పోస్టులో లేడీ డాక్టర్ను నియమించి తమకు సౌకర్యం కల్పించాలని మహిళా రోగులు కోరుతున్నారు. కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఆసుపత్రిలో పనిచేస్తున్న ముగ్గురు స్టాఫ్ నర్సులు మెరుగైన సేవలు అందిస్తున్నప్పటికీ మహిళా డాక్టర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తున్నదని మహిళా రోగులు చెబుతున్నారు. కావున కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పడిన మెడికల్ ఆఫీసర్ పోస్టుల్లో లేడీ డాక్టర్ నియమించి తమకు సౌకర్యం కల్పించాలని మహిళా రోగులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కోరుతున్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి







కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 29

ప్రకాశం జిల్లాలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ వద్ద జరుగుతున్న ప్రాజెక్ట్, ఇతర పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి, జిల్లా మంత్రులు, శాసనసభ్యులతో కలసి పత్రికా సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాళ్లపాడు ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ఆధునీకరణ, సోమశిల నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే ఉత్తర కాలువ పనులు త్వరగతిన పూర్తిచేయాలని జల వనరుల శాఖ మంత్రి ని కోరారు. అలాగే వర్షాధారిత ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వెలుగొండ ప్రాజెక్ట్ జలాలు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు చేరేలా చొరవ తీసుకోవాలని మంత్రి ని ఎమ్మెల్యే కోరారు.

# జిల్లాలోని డిఎస్పీలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్

**పెండింగ్ కేసుల విచారణ వేగవంతం నిర్వహించాలి**

**అధిక ప్రాధాన్యతతో మహిళ సంబంధిత కేసుల దర్యాప్తు నిర్వహించాలి**

**దొంగతన నేరాలను నియంత్రించేందుకు మరింత సమర్థవంతంగా గస్తీ విధులు నిర్వహించాలి**

**నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగించాలి**

**ప్రతి కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి**

**బాణాసంచ విక్రయాలు నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలి**

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**





పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 29:

నేరాలు జరగడానికి అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలపై నిఘా ఉంచాలని, డ్రోన్ లను వినియోగించుకొని ఆ ప్రదేశాను నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 29న మంగళవారం జిల్లా ఎస్పీ బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పి లతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, మహిళా సంబంధిత నేరాలు, దొంగతనం/దోపిడీ నేరాలు ఇతర పలు అంశాల గురించి సమీక్షించారు. జిల్లా ఎస్పీ దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, వాటి దర్యాప్తు సాగుతున్న తీరు గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో వున్నా కేసుల విచారణ వేగవంతం నిర్వహించాలని ఆదేశించారు. మహిళ సంబంధిత కేసుల విచారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేసులు చేదించడం కష్టతరంగా మారుతుందన్నారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం వలన వేగవంతంగా చేదించవచ్చునన్నారు. గస్తీ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహింపచేస్తే దొంగతనం/దోపిడి లాంటి ప్రాపర్టీ నేరాలను అరికట్టవచ్చునన్నారు. ప్రత్యేకంగా క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేసి దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించి బాధితులు పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేయాలన్నారు. సిసి కెమెరాల నిఘా ఉన్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, తద్వారా నేరాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇటీవల అనేక కేసులను చేదించడం జరిగిందన్నారు. నేరాలను దర్యాప్తు చేయడంలో సిసి కెమెరాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ళలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాలు జరగడానికి అవకాశం ఉండే నిర్మానుష్యమైన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ నిఘా ఉంచాలన్నారు. డ్రోన్లను వినియోగించుకొని ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. దీపావళి పండుగ దగ్గరలో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొనే దీపావళి టపాసుల విక్రయ దుకాణాలను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గృహాలకు, వైద్యశాలలకు నిర్దిష్ట దూరం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. దీపావళి టపాసులు విక్రయించుకొనే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. ప్రతి దుకాణం దారుడు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, అగ్ని నిరోధక సిలెండర్లు, ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుండ దీపావళి టపాసుల విక్రయలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాణసంచా కాల్చే వారు రోడ్డలపై ఇతరులకు ఇబ్బంది కరంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ లను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటుంది... పల్లం సరోజిని

పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 29



ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఈరోజు నుంచి బుక్ చేసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని ఈనెల 31 వ తారీకు నుండి ఆ హామీ అమల్లోకి వస్తుందని సిలిండర్ తీసుకున్న తర్వాత 48 గంటల్లో డి బి టి ద్వారా ఖాతాదారుని ఎకౌంట్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ప్రతి హామీ సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని త్వరగా అమలు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూటమి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన టిడిపి బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్

## లక్కీ డ్రా ద్వారా దీపావళి బాణాసంచా షాపులను ఎంపిక చేసిన అధికారులు



పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 29

బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ఆవరణలో దీపావళి బాణసంచా అమ్మకాలు చేసుకొనుటకు 35 మంది అభ్యర్థులు షాపుల కొరకు దరఖాస్తు చేసుకోగ ఈరోజు లక్కీ డ్రా ద్వారా అధికారులు షాపులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,తహసీల్దార్ సలీమ, పట్టణ సీఐ అహ్మద్ జానీ, అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు, మునాఫ్, టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్ల శ్రీను, ఆదే వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు రిమ్స్‌లో క్యాన్సర్ వ్యాధిపై శిక్షణ




ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 29


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రవెంటివ్ ఆంకాలజీ యూనిట్ విభాగంలో క్యాన్సర్ వ్యాధిపై మెడికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు మాట్లాడుతూ ఆహార నియమాలు పాటించకపోవడం,పొగ త్రాగటం,మద్యం సేవించడం వ్యాయామం చేయకపోవడం, వలన క్యాన్సర్ వ్యాధి వస్తుందని అన్నారు.రిమ్స్ సూపరిండెంట్ డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు అందిస్తే రొమ్ము క్యాన్సర్ రాదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నోటికాన్సర్ గర్భశయ క్యాన్సర్ ముఖద్వారా క్యాన్సర్ వ్యాదులు రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ప్రివెంటివ్ ఆంకాలజీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి తిరుమలరావు,డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, ఎన్ పి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరథ, ఆర్ ఎం ఓ డాక్టర్ మాధవి లత,డా శ్రీనివాస్ రెడ్డి, డా ప్రియాంక,డా సంధ్యారాణి,డా నరేంద్ర పాల్గొన్నారు.

## పొదిలిలో బెల్ట్ షాపులను అరికట్టాలి

### ఎక్సైజ్ అధికారులకు సిపిఐ నాయకుల వినతి

పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 29

పొదిలిలో బెల్ట్ షాపు లు నిర్వహించకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మండల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కోరారు మంగళవారం నాడు మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వెంకటరత్నం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వెంకటరత్నం మాట్లాడుతూ పొదిలి పట్టణ పరిధిలో ఐదు వైన్ షాపులు, రూరల్ పరిధిలో రెండు వైన్ షాపులు మంజూరు కాగా వాటిని లాటరీ పద్ధతి ద్వారా కొందరు దక్కించుకోవడం జరిగిందన్నారు అయితే కొందరు షాపుల యజమానులు ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా షాపుల యజమానులతో సిండికేట్ గా ఏర్పడి అధిక ధరలకు మద్య విక్రయాలు జరపాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు అంతేగాక పొదిలి తో పాటు మండలంలో బెల్టు షాపులు నిర్వహించేందుకు కూడా ప్రయత్నాలు సాగిస్తున్నారని వెంకటరత్నం చెప్పారు అందువల్ల పొదిలి ఎక్సైజ్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పొదిలి పట్టణంతో పాటు మండల పరిధిలో బెల్టు షాపులు నిర్వహించకుండా కట్టి చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు వెంకటరత్నం ఎక్సైజ్ అధికారులను కోరారు.




# పంట భీమాకి రైతు వాటా ప్రీమియం చెల్లించాలి!!

### శనగ, మినుము, వరి జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప -పంటలు పంటల బీమా పథకం క్రింద వర్తిస్తాయి

### “పొలం పిలుస్తోంది” కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – వ్యవసాయ శాఖ


రభీ-2024-25 పంటల భీమా – ప్రకాశం జిల్లా

| క్ర.సం | పంట | రైతు వాటా (%) | ఎకరానికి రైతు చెల్లించవలసిన ప్రీమియం | భీమా మొత్తం (ఎకరానికి ) | భీమా కంపెనీ | చివరి తేది | పథకం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శనగలు | 1.15% | 368.00 | 32000 | ICICI LOMBARD GENERAL INSURANCE CO. LTD. | 15.12.2024 | ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన |
| 2 | మినుములు | 0.50% | 103.00 | 20500 | | 15.12.2024 | |
| 3 | మొక్కజొన్న | 0.30% | 105.00 | 35000 | | 15.12.2024 | |
| 4 | వరి | 0.40% | 215.00 | 43000 | | 31.12.2024 | |
| 5 | ఎండు మిరప | 0.50% | 525.00 | 105000 | | 15.12.2024 | |
| 6 | జొన్న | 0.30% | 60.00 | 19800 | | 15.12.2024 | |

గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 29

గిద్దలూరు మండలం లో గడికోట, ఆదిమూర్తిపల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు వారి అంతటవారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని మీ-సేవ, సీఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. పంట భీమా అన్ని పంటలు కి డిసెంబర్15. వరకు వరి పంట కి డిసెంబర్31 వరకు గడువు తేదీ అని తెలిపారు. గ్రామ సభ అనంతరం శనగ లో విత్తన శుద్ధి ప్రాముఖ్యత గురించి వివరించి, ఏవిధంగా విత్తన శుద్ధి చేయాలో తెలిపారు. అనంతరం కంది,వరి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన గావించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు ,వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ, పట్టు పరిశ్రమ సహాయకులు రాణా ప్రతాప్ ,సురేఖ వెటర్నరీ సహాయకులు రఘు, జ్యోత్స్న' రైతులు పాల్గొన్నారు.

# కుంకు మహేంద్రకు డాక్టరేట్


Serial No. C29/22/81798 Register No. 1400117104
0031
Pondicherry University
The Vice-Chancellor and the Executive Council of the Pondicherry University, on the recommendations of the duly appointed Board of Examiners, hereby declare that
MAHENDRA KUNKU
has been admitted to the Degree of
DOCTOR OF PHILOSOPHY
in
MANAGEMENT
for the thesis entitled "Evaluation of Internal Financial Controls Effectiveness in NIFTY 50 Companies in India" in April-2022.
Registrar
Puducherry
Date 18 SEP 2024
Vice-Chancellor



పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 29

మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన కుంకు మహేంద్ర కు డాక్టరేట్ ను పాండిచ్చేరి యూనివర్సిటీ వారు అందజేశారు. మహేంద్ర పాండిచ్చేరి యూనివర్సిటీ మేనేజ్మెంట్ లో పీహెచ్డీ చేశారు. కంపెనీల ఆర్థిక నియంత్రణలో పాలన మెరుగుపరచడంపై ఎంతో కష్టపడి పీహెచ్డీ పూర్తి చేశారు. కుంకుమహేంద్ర చెరుకూరు గ్రామంలో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించి ఆంధ్ర బ్యాంకు రుణంతో బి సి ఏ, ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ నుండి ఎంబీఏ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో సీఎంఏ కూడా పొందారు. మహేంద్ర ఎంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ట్యూషన్, ఇనిస్టూట్లో ఉపాధ్యాయునిగా పనిచేయడం ద్వారా తన చదువులు పూర్తి చేశారని తెలిపారు. ఎల్ అండ్ టి, గ్రూప్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో 20 సంవత్సరాల అనుభవం కలిగిన మహేంద్ర పారిశ్రామిక రంగంలో కూడా భాగస్వామ్యం చేశారు.అతను కతర్, దుబాయ్, జర్మనీ వంటి దేశాలలో పనిచేశారు.అతను విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేసి మరియు కార్పొరేట్ అంశాలపై పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా మహేంద్ర తన విజయాలను గుర్తు చేసుకుంటూ తన తల్లిదండ్రుల ఆశీస్సులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, లక్ష్మీనరసింహస్వామి దయతో తాను ఈ స్థాయికి చేరానని కృతజ్ఞతలు తెలిపారు.తను సాధించిన విజయం మన గ్రామంలోని విద్యార్దినీ విద్యార్థులకు ప్రేరణ గా ఉండాలని తెలిపారు.మహేంద్ర క్రమశిక్షణ, అంకితభావం, సంకల్పం, కృషి, నిబద్ధత అనుసరించడం ద్వారా దీనిని సాధించారు అని తెలిపారు. ఆత్మవిశ్వాసం, కుటుంబ మద్దతు మరియు కఠినమైన నియమాలతో యువత ఏ సవాళ్లనైనా అధికమించవచ్చు, అసాధ్యంగా ఉన్న దాన్ని కూడా సాధించవచ్చని యువతకు తన సందేశాన్ని తెలిపారు. నరసింహ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు మరియు అవసరమైన వారికి అనేక సేవలందిస్తానని తెలిపారు. కుంకు మహేంద్ర కు పీహెచ్డీ రావడం పట్ల తన సొంత గ్రామమైన చెరుకూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మహేంద్ర కు మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 29

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో వెలసిన శ్రీ మల్లిఖార్జున స్వామి ని మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్వామిని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గోన్నారు.

## వైన్స్ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధిక రేట్లు అమ్మిన వారిపై చట్టప్రకారం చర్యలు

### గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు ఎస్సై శివ బసవరాజు




త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 29

త్రిపురాంతకం మండల కేంద్రమైన త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవ రాజు మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మరియు గ్రామాలలో చిరు వ్యాపారులు మరియు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, అదే విధంగా వైన్ షాపులు వద్ద ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ రేట్లుకు అమ్మిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ విలేకర్ల సమావేశంలో తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో బాలికా విద్యార్థినీలకు ఉచిత సైకిళ్లు పంపిణి

పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 29




రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ఃవెల్జన్ బాలికలకు సైకిల్ పంపిణీ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో ఈరోజు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల నందు బాపట్ల పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి పేద బాలికా విద్యార్థినీలు అద్దంకి మంజూష, కాటూరి సౌజన్య, గవిని జ్యోత్స్న, భోగిరెడ్డి సుమశ్రీ, మరియు ఎనుముల అలేఖ్య లకు ఐదు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రోటరీ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ః వెల్జన్ బాలికలకు సైకిళ్ళు పంపిణీ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో బాపట్ల పట్టణంలో బాలికా విద్యార్థినిలకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది. మా రోటరీ సంస్థకు సహకరించిన విల్జన్ ప్రాజెక్ట్ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ సైకిళ్లు తీసుకున్న బాలిక విద్యార్థినిలు సకాలంలో స్కూలుకు వచ్చి బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి వారు చదువుతున్న స్కూళ్లకు వారి తల్లిదండ్రులకు మరియు మా రోటరీ సంస్థకు మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తున్నాను అని వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, సీనియర్ రోటరీ సభ్యులు బూర్లె రామ సుబ్బారావు, (తోట) బొట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కోటను తరుపున ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు




పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 29

పిసిసి ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు పటేల్ నగర్ లోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఇండియా కూటమి తరపున ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకత తో గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి కు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. జగన్ పేటిఎం కుక్కలు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పై మాట్లాడటం దారుణం. వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యక్తి గానే అధికారంలో ఉన్నారు, చనిపోయిన కాంగ్రెస్ పార్టీ వ్యక్తి గానే చూశాం, కానీ వైసిపి తో పాటు తెలుగుదేశం పార్టీ కలిసి రాజశేఖరరెడ్డి పై బురద చల్లడం మాని , కుటుంబాన్ని బజారుకు ఈడ్చువద్దు బాపట్ల ప్రాంతం సూర్యలంక అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, కేంద్ర మంత్రి గా చిరంజీవి నిధులు మంజూరు చేశారు , కానీ నేటికీ అభివృద్ధి జరగలేదు. బాపట్ల లో పుట్టిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాపట్ల అభివృద్ధి పై దృష్టి సారించి, జనసేన పార్టీ కి చెందిన మంత్రి కందుల దుర్గేష్ ను ఆదేశించాలని సూచించారు సూర్యలంక అభివృద్ధి పేరుతో మనిషి కి 20 రూపాయలు వసూలు చేయటానికి కాదు ప్రజలు అధికారము ఇచ్చింది.



# విస్తృత పర్యటన... నిశిత పరిశీలన


















**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 29**

వెలిగొండ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్రస్థాయి పరిస్థితిని మంగళవారం పరిశీలించారు. ఇందుకోసం సోమవారం రాత్రే ఆయన దోర్నాలలోని ఈ ప్రాజెక్టు గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయులు, ఒంగోలు ఎం.పీ. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బీ.ఎన్.విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, తదితరులు గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. అనంతరం 9:30 గంటలకు వీరందరూ కలిసి వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ పరిశీలించారు. ఇప్పటివరకు పనులు కొనసాగిన తీరు, పెండింగ్ పనులపై అధికారులతో చర్చించారు. జమండుటెండలో ద్విచక్ర వాహనాలపైజ...అనంతరం వీరు కడపరాజుపల్లె గ్రామం వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువకు ఇటీవల వర్షాల వలన పడిన గండి, కోతలను పరిశీలించారు. కాలువ కట్టపైన కారులు వెళ్లే అవకాశం లేకపోవడంతో మండుటెండలోనూ వీరు రెండున్నర కిలోమీటర్ల దూరం ద్విచక్ర వాహనాలపై వెళ్లి వాటిని పరిశీలించారు. జగొట్టిపడియ గ్యాప్, ఇంటేక్ వెల్ పరిశీలనజ.. తదనంతరం గొట్టిపడియ డ్యామ్, ఇంటేక్ వెల్ నిర్మాణ పనులను వీరు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నీటి స్టోరేజీ వివరాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రులకు, ప్రజాప్రతినిధులకు వివరించారు. ఇక్కడ నీటి స్టోరేజ్ వలన భూగర్భ నీటిమట్టం పెరగడంతో పాటు ముంపు, పునరావాస అంశాలను కూడా వారికి తెలియజేశారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి నమూనాను మంత్రులు పరిశీలించారు. ఈ ప్రాజెక్టు వలన కలిగే తాగు, సాగునీటి ప్రయోజనాలు, ఇతర వివరాలను ప్రాజెక్ట్స్ ఎస్.ఈ అబూత్ అలీమ్ ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు. మధ్యాహ్నం 3:30 గంటల వరకు క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనులను మంత్రులు పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం చీఫ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి ఇక్కడకు వచ్చి స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## బాలుడిని కావలి పోలీస్ స్టేషన్లో అప్పగింత





**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 29**

మంగళవారం అనగా ఈ రోజు నెల్లూరు జిల్లా లోని కావలి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి కిడ్నాప్ విషయం తెలుసుకున్న ఎస్సై తన సిబ్బంది తో కలసి 29.10.2024 న సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో మండలంలోని నాగిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా కనిగిరి వైపు నుండి వచ్చిన కారు తనిఖీ చేయగా కారులో ఒక మహిళ వద్ద సుమారు ఒక సంవత్సరం వయసు నిండిన బాలుడు కనిపించగా ఎస్ఐ సదరు మహిళను విచారించగా ఆమె యొక్క మాటలు అనుమానాస్పదంగా ఉండడంతో సదరు బాలుడిని కిడ్నాప్ చేసి తీసుకొని వస్తున్నట్టుగా నిర్ధారించుకొని సదరు మహిళను విచారణ చేయగా బాలుడు పేరు తేజ అని, ఆ బాలుడు కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ కు చెందిన పల్లపు రాజేశ్వరి అను ఆమె యొక్క కుమారుడని ఈరోజు మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో బాలుడు యొక్క తల్లి బాలుడిని ఉయ్యాలలో పండుకోబెట్టి స్నానానికని ఇంట్లోకి వెళ్ళగా మళ్లీ తిరిగి వచ్చి చూసేటప్పటికి ఉయ్యాలలోని బాలుడు కనిపించలేదని సదరు సమాచారం తెలుసుకున్న పొన్నలూరు ఎస్సై బాలుడిని కిడ్నాప్ చేసిన మహిళను ఇద్దరిని సంబంధిత నెల్లూరు జిల్లాలోని కావలి రెండవ పట్టణ పోలీస్ వారికి అప్పగించడమైనది. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు లాభసారథి వ్యవసాయంపై దృష్టి సారించాలి



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 29**

మండలంలోని మోపాడు, మాచవరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ వరిలో నేరుగా విత్తే సాలు వరి పద్ధతిని పాటించడం ద్వారా నారు పెంచే అవసరం లేకుండా వరి పండించుకోవచ్చని తద్వారా కూలీలు మరియు నారు నాటే ఖర్చు తగ్గిచ్చుకోవచ్చని తెలిపారు. రైతులు ఎక్కువగా వరి రకం కె ఎన్ ఎం 1638 వేసేదానికి మొగ్గుచూపుతున్నారు, కావున ఎకరాకు 20-2 5కేజిలు సరిపోతుందని విత్తే ముందు కిలో విత్తనానికి 2 గ్రాములు కార్బన్డజిమ్ మందుతో కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. 20లీటర్ల నీటిలో 500 మి.లి. అజోస్పైరెల్లం, పి.ఎస్.బి., కె.ఎస్.బి. వంటి జీవన ఎరువులను కలిపి నారును అందులో అర గంట నానబెట్టి నాట్లు వేసుకుంటే దిగుబడులు పెరుగుతాయని సూచించారు. 5 సెంట్ల నారుమడి ఎకరాకు సరిపోతుందని, ఇందులో 200 కిలోల చివికిన పేడ ఎరువు, 4.5 కిలోల యూరియా, 6.5 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్, 1.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని తెలిపారు. 14 రోజుల తర్వాత ఇంకో 5 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. ఉల్లికోడు రాకుండా నారు పీకే 7 రోజుల ముందు 5 సెంట్ల నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యురాన్ గుళికలు చల్లుకోవాలని తెలిపారు. 20-25 రోజుల వయసు కల్గిన నారును కుదురుకు 2 లేదా 3 మొక్కలు మాత్రమే నాటుకోవాలని తెలిపారు. నారు మడిలో కలుపు నివారణకు బూటాక్లోర్ 50శాతం ఈసి మందును లీటరు నీటికి 5 మీ.లీ. మరియు 15 రోజులకు బిస్ పైరిబాక్ సోడియం 10శాతంఎస్.సి. మందును లీటరుకు 0.5 మీ.లీ. కలిపి పిచ్చికారి చేసి నివారించుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖల మాస పత్రిక పాడి పంటలు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. తోకల వెంకటేశ్వర్లు ఇతర రైతులు సంవత్సర చందా తో సభ్యత్వం తీసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ అధికారిని డి.ధనమ్మ మాట్లాడుతూ బీజామృతంతో విత్తన శుద్ధి లేదా నారుశుద్ధి చేసుకొంటే తెగుళ్ల నుండి కాపాడుకోవచ్చని, విత్తన మొలక శాతం బాగుంటుందని మరియు వేప పిండి వేసుకొంటే భూమి సారవంతం అయ్యి తెగులు పురుగు నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. పై కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారి షేక్ ఖాసిం, రెండు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ. రమణయ్య, సి హెచ్. రోని రేచల్, రెండు గ్రామాల పశు వైద్య అసిస్టెంట్లు ఎస్. ప్రశాంతి, పి. విజయ, మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావుల రవి, తోకల సుబ్రహ్మణ్యం, వంశీ, మాల్యాద్రి, నారాయణ, వెంకటేశ్వర్లు, రైతులు, సూరం చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.



## కొనకనమిట లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 29**

మండల కేంద్రమైన కొనకనమిట్ల మరియు నాగరాజుకుంట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కంది మరియు మిరప పంటలో ఆశించు తెగుళ్ళు మరియు పురుగుల నివారణ గురించి రైతులకు తెలియచేశారు. ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసిన రైతులకు రసీదులు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. కొనకన మిట్ల గ్రామంలోని రైతులు కూడా సమీప రైతు సేవా కేంద్రాలలో ఈ రసీదులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియచేసారు.

## వైన్స్ షాపుల వద్ద ఎమ్మార్పీ రేట్లు కన్నా అధిక రేట్లు విక్రయిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు

### గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు

### ఎస్సై శివ బసవరాజు




**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 29**

త్రిపురాంతకం మండల కేంద్రమైన త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవ రాజు మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మరియు గ్రామాలలో చిరు వ్యాపారులు మరియు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, అదే విధంగా వైన్ షాపులు వద్ద ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ రేట్లుకు అమ్మిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ విలేకర్ల సమావేశంలో తెలిపారు.

## సిఐను అభినందించిన ఎస్పీ....



**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 29**

ఒంగోలులో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ సిఐ చావ హాజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వారి పిలుపు మేరకు సింగరాయకొండ ఆటో డ్రైవర్లు, అమృత కాలేజీ విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఒక్క పిలుపుతో స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకులను సింగరాయకొండ సీఐ, ఎస్ఐ లు అభినందించారు.

## బాణాసంచా విక్రయదారులు నియమ నిబంధనలను పాటించాలి

### పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 29**

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా ను విక్రయించే దుకాణదారులు ప్రభుత్వ నియమ నిబంధనలను సక్రమంగా పాటించాలని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన కోరారు మంగళవారం సాయంత్రం ఆయన పొదిలిలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే వారితో సమావేశం జరిపారు ఈ సందర్భంగా ఎస్సై వేమన మాట్లాడుతూ బాణాసంచా విక్రయదారులు తమ దుకాణాల దగ్గర తప్పనిసరిగా నీళ్లు, ఇసుక లాంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు అలాగే దీపావళి బాణసంచా వస్తువుల తో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్సై వేమన సూచించారు బాణసంచా విక్రయదారులు ఎటువంటి అజాగ్రత్తగా వ్యవహరించిన, ప్రమాదాలు చోటు చేసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేమన హెచ్చరించారు.

## శివాలయంలో కోనేరు మరమ్మత్తులు



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 29**

పట్టణంలోని శివాలయం నందు మంగళవారం మదన వేణుగోపాల స్వామి దేవస్థానం ఈవో గిరి నరసింహ బాబు ఆదేశాల మేరకు శివాలయం కోనేరు మరమ్మత్తులు చేస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కార్తీక మాసాన్న దేవాలయంలో కోనేరు మరమ్మత్తులు వేగవంతంగా చేపిస్తున్నారు ప్రజలకు కార్తీక మాసం లో భక్తులు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఆలయ ప్రాంగణమును సిద్ధం చేస్తున్నారు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఓబులేసు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవేశంలో నిర్ణయములు తీసుకోవద్దు

### స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తాం

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ ,సెక్రటరి కె. శ్యాంబాబు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 29**

ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ,సెక్రటరి కె. శ్యాంబాబు మంగళవారం గిద్దలూరు లోని సబ్ జైలును ఆకస్మికముగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలను,వసతులను పరిశీలించారు .ఆవేశంలో నిర్ణయములు తీసుకోవద్దని హితవు పలికారు. ప్రైవేటుగా లాయర్ పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తామన్నారు.అందుకు సంబంధించి సంబంధిత న్యాయ సేవాధికార సంస్థకు జైలు అధికారుల ద్వారా అర్జీ పెట్టుకోవచ్చు అన్నారు. బెయిల్స్, ఉచిత న్యాయ సహాయము,న్యాయ సేవాధికార సంస్థ చట్టం గురించి విచారణ ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సబ్ జైల్ సూపరిండెంట్ యూ.లింగారెడ్డి సబ్ జైల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదన్ రావు విచారణ ఖైదీలు నలుగురు ఉన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 29**

రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని కుంచేపల్లి, పాములపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు అలాగే వ్యవసాయపరంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు అనంతరం ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి జైనులబ్దిన్ ఆయా పంటల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాఖవరం, కొండసముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

మండలంలోని శాఖవరం మరియు కొండ సముద్రం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో సాగు చేసిన వరి, మినుము మరియు శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం నగదు చెల్లించి సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు . పంటల వరి ఎకరాకు రూ. 168, మినుము ఎకరాకు రూ. 38, శనగ ఎకరాకు రూ 56 కట్టాలని తెలిపారు . అలాగే పెసర కి 36 రూపాయలు, వేరుశనగ 60/- రూపాయలు చెల్లించాలని వివరించారు. గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రం లోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు సంప్రదించి పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి చెప్పారు. సాగు చేసిన పంటలకు పంటల బీమా చేయించుకున్న రైతులకు అకాల వర్షాల వల్ల అనావృష్టి వల్ల పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం కొండ సముద్రంలో రైతులతో కలిసి మినుము పంట పొలాలను పరిశీలించి మినుములో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రస్తుతం మినుములో వర్షాలకు అధికంగా కలుపు వచ్చే అవకాశం ఉందన్నారు.మినుములో ఊద, చిప్పెర, గరిక



లాంటి గడ్డి జాతి మొక్కల నిర్మూలనకు ఫెనాక్సాప్రాప్ ఇథైల్ 9శాతం ద్రావకం ఎకరాకు 250 మి.లీ. లేదా క్విజలోపాప్ ఇథైల్ 5 శాతం ద్రావకం ఎకరాకు 400 మి.లీ చొప్పున ఏదో ఒక దానిని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి తెలిపారు. గడ్డిజాతి కలుపు ఉన్నపుడు 200 మి.లీ. ఇమజితాఫిర్ 5 శాతం ను 200 లీటర్ల నీటికి కలిపి 20-25 రోజులపుడు పొలంలో తేమ ఉన్నపుడు కలుపు 2-4 ఆకుల దశలో పిచికారి చేయాలి. ఒకవేళ గడ్డి జాతి మరియు వెడల్పాకు జాతి కలుపు ఎక్కువగా వుంటే ఫోమాసఫేన్ 12.5 శాతం ష క్విజలోపాప్ ఇథైల్ 4.6 శాతం (పర్జ్) మందును ఎకరాకు 400 మీ.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచ్చికారి చేసుకోవాలి. అలాగే వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 10 కిలోల యూరియా వేసుకోవాలి. మచ్చ తెగుళ్ల రాకుండా కార్బన్డజిమ్ మందును లీటరుకు 1 గ్రాము




ష 19.19.19 ఎరువును 5 గ్రాములు కలిపి పంట తడిచేలాగా పిచికారి చేసుకోవాలి,అలాగే పొగాకు, మిరప, శనగ విత్తుకునే రైతులు నేలద్వారా సంక్రమించే ఎండు తెగులు, మొదలుకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్లను నివారించడానికి 2కిలోల ట్రైకోడర్మావిరిడె, 2 కిలోల సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశినులను 100 కిలోల పేడ ఎరువులో కలిపి 15 రోజులు నీడలో మగ్గబెట్టి ఎకరా పొలంలో తేమ వున్నపుడు చల్లుకోవాలని తెలిపారు. అలాగే మినుము విత్తు కోబోయే రైతులు కిలో విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్ ఎస్ మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు పి గౌతమి, సురేష్ పశుసంవర్ధక శాఖ నుండి సహాయకులు సిహెచ్ కొండారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో వసంత్ కుమార్ నాయక్





**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 29**

పుల్లల చెరువు మండల కేంద్రము జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను మండల అధికారి వసంత్ కుమార్ నాయక్, ఈ వార్డీ శ్రీనివాస్, స్వచ్ఛభారత్ మండల్ రిసోర్స్ కో ఆర్డినేటర్ శామ్యూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డులు ఉన్న తప్పులను సరిచేసుకోవాలని ఆయన అన్నారు. 7 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల వయస్సు వారికి ప్రభుత్వం పూర్తి ఉచితంగా బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తోంది అన్నారు. ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ 15 ఏళ్లలోపు వయసు కలిగిన విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తూ వచ్చింది అన్నారు. సచివాలయాల్లో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపుల్లో ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్డేట్ సేవలను ఉచితంగా అందజేయడంతో పాటు నిర్ణీత రుసుముతో అదనంగా మరో 10 రకాల ఆధార్ సేవలను పొందే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. బయోమెట్రిక్ అప్డేట్, పేరు మార్పు, పుట్టిన తేదీ వివరాల మార్పు, జెండర్, చిరునామా మార్పు సేవలతో పాటు కొత్తగా ఆధార్ వివరాల నమోదు, ఆధార్ కార్డు డౌన్లోడ్ సేవలను కూడా ఆ క్యాంపుల్లో పొందవచ్చు అన్నారు. విద్యార్థులు ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# రబీ పంటల భీమా పధకం





**ఆరవెల్లిపాడు, పెన్ పవర్, అక్టోబర్ 29**

ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం లో నిర్నిత ప్రీమియం చెల్లించి సభ్యులు గా చేరాలని మండల వ్యవసాయధికారి ఎన్ లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ రోజు ఆరవెల్లిపాడు, తెల్లపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులకు పంటల భీమా పథకం గురించి వివరించారు. అననుకూల వాతావరణ పరిస్థి తులలో రైతులు సాగు చేసిన పంట నష్టపోతే భీమా వర్తిస్తుందని, కనుక ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు.పప్పు శనగ, మినుములు, జొన్న, ఎర్ర మిరప, మొక్క జొన్న పంటలకు భీమా కోసం డిశంబర్ 15చివరి తేదీ, వరి పంటకి డిసెంబర్ 31వరకు చెల్లించవచన్నారు.పప్పు శనగ పంట గ్రామం యూనిట్ గా, వరి, జొన్న, ఎండు మిరప, మినుము పంటలని మండలం యూనిట్ గా, మొక్క జొన్న పంట ని జిల్లా యూనిట్ గా ప్రతిపాదించారాన్నారు. రైతులు రబీ పంట కాలం లో సాగు చేసిన పంటలకు మాత్రమే ప్రీమియం చెల్లించాలని కోరారు. ప్రీమియం చెల్లించిన పంటలను ఖచ్చితంగా గా ఈ పంట లో నమోదు చేయించాకోవాలని కోరారు. పంట సాగు చేయకుండా ప్రీమియం చెల్లిస్తే భీమా పథకం వర్తిందని తెలిపారు. భీమా ప్రీమియం చెల్లించిన పంటల వివరాల్ని రబీ సీజన్ చివర్లో ఈ పంట నమోదుతో సరిపోల్చుతారన్నారు. బ్యాంకు లో లోన్ తీసుకున్న రైతుల అంగీకారం తో ప్రీమియం మినహాయిస్తారన్నారు. లోన్ తీస్కోకుండా సాగు చేసిన రైతులు మీ సేవా కేంద్రం లో ప్రీమియం చెల్లించాలని లేదా ఏ పంట సాగు చేస్తారో ఆ పంట కి నిర్ణయించిన ప్రీమియం ని సంబంధిత కంపెనీ పేరున డి డి తీసి రైతు సేవా కేంద్రం లో అందజేయాలనీ కోరారు. పశువులకి, గొర్రెలు, మేకలకి గాలికుంటు వ్యాధి రాకుండా వాక్సిన్స్ వేస్తున్నట్టు పశు వైద్యధికారి కరిష్మా తెలిపారు. అనంతరం రైతులకి గత ఖరీఫ్ పంట కాలంలో ఏ పంట నమోదు చేయించుకున్న రైతులకి ఈ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలని అందజేశారు. అలాగే ఈ పంట లో నమోదయిన పంట ల వివరాలతో రైతుల మొబైల్ ఫోన్లకి మెసేజ్ కూడా ప్రభుత్వం నుండి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కే. ధన్ రాజ్, జూనియర్ వెటర్నరీ అధికారి భూలక్ష్మి పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన బాలుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 29**

గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గత రెండు రోజుల క్రితం అనుమానాస్పద మరణం పొందిన పఠాన్ మహబూబ్ బాషా కుమారుడు చిన్న హుస్సేన్ కుటుంభ సభ్యుల ను బిజెపి నాయకులు మంగళవారం పరామర్శించారుఈ సందర్భంగా వారు మాస్టాడుతూ విద్యార్థి చిన్నవయసులో మరణించడం చాల బాధాకరం అని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని,వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని సహాయం చేయాలనికోరారు ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, ఒ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,రమేష్ పాల్గొనడం జరిగింది.

## రామచంద్రకోట కటకానిపల్లె గ్రామాలలో పొలంపిలుస్తోంది



**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 29**

మండలం లోని కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామం లో సాగు చేసిన మిరప, పొగాకు పంటలను క్షేత్ర పర్యటన చేయడము జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రబీ 2024 కింద ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద 6 పంటలకు భీమా పథకం వర్తిస్తుంది. మినుము, శనగ, మొక్కజొన్న, జొన్న, ఎండుమిరప, వరి పంటలకు రైతులు ఇన్సూరెన్సు చేసుకోవాలని డిసెంబర్ 15 లోపల సి ఎస్ సి సెంటర్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ ఏ శ్వేతా, రైతులు పాల్గొన్నారు.

## పొదిలిలో చురుగ్గా దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 29**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పొదిలిలో చురుగ్గా సాగుతోంది మండల దేశం పార్టీ నాయకులు తమ ప్రాంతాల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా సాగిస్తున్నారు ఇందుకోసం ఆయన నాయకులు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు అందులో భాగంగా మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగో వార్డులో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కుద్దూస్ ఆ ప్రాంతంలోని ప్రజలకు తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారిని దేశం పార్టీలో చేర్చుకునే విధంగా గట్టి కృషి చేశారు ఈ కార్యక్రమంలో కుద్దూస్ తో పాటు బూత్ కన్వీనర్ అల్లా బకాష్, నాయకులు ముల్లా ఖయ్యూం, మహబూబ్ బాషా, దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ-5 కాలువను చిన్న కండలేరు వరకు పొడిగించాలి

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

టి-5 కాలువను పుల్లలచెరువు చిన్న కండలేరు వరకు పొడిగించి, ఈ ప్రాంతానికి సాగు, త్రాగు నీరు అందించాలని నీటీ పారుదల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు రూ. 2వేల కోట్ల మంజూరు చేయాలని కోరుతూ అదేవిధంగా వెలుగొండ ప్రాజెక్ట్ పరిధి లో తీగలేరు కాలువను పొడిగించి పనులు చేపట్టాలని, చిన్న కండలేరు రిజర్వాయర్ కింద దాదాపు 2వేల ఎకరాలు సాగులో ఉందని, శాశ్వత పరిష్కారం టీ-5 కాలువ ద్వారానే నెరవేరుతుందని రైతులు ఆకాంక్షిస్తున్నారు. ఆయన వెంట సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, నక్కా తిరుపతయ్య, బాణాల రామయ్య తదితరులు ఉన్నారు.



# జగన్ పాలనలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు శాపం

### పశ్చిమ ప్రకాశం జీవనాడి అయినా జపూల సుబ్బ య్య వెలిగొండ ప్రాజెక్ట ను త్వరలో పూర్తి చేస్తాం

### పశ్చిమ ప్రకాశం ప్రజలకు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు తాగునీరు అందిస్తాం.ఫీడర్ కెనాల్ లో నాణ్యత లోపం

### రాష్ట్ర జన వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు

















**పెద్ద దోర్నాల. పెన్ పవర్. అక్టోబర్ 29**

ప్రకాశం జిల్లా జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్ట్ ను ప్రాధ్యాన్యతా క్రమంలో త్వరలో పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు సమీపంలోని పూల వెలుగొండ ప్రాజెక్టును రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు, ప్రకాశం ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు శ్రీ గొట్టిపాటి రవికుమార్, డా. డోలా బాలవీరంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్ల తో కలసి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సందర్శించిన అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత ప్రాజెక్ట్స్ లో పోలవరం ప్రాజెక్ట్ తరువాత వెలుగొండ ప్రాజెక్ట్ అని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కు సంబంధించి ఫేజ్-1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్ , ఫీడర్ ఛానెల్, లైనింగ్ వంటి నిలిచినపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేలా షెడ్యూల్ ను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి తెలిపారు. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టు ను త్వరగా పూర్తి చేసేలా ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఈ రోజు ప్రాజెక్టును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 1996 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వెలుగొండ ప్రాజెక్ట్ కు భూమి పూజ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ను త్వరగా పూర్తి చేసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేతులమీదుగా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2014-19 లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు కేటాయించి,1319 కోట్లు అనగా 96శాతం ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. 2019-24 కాలంలో గత ప్రభుత్వం 3 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి కేవలం 170 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఎలాంటి పనులు చేపట్టకనే పనులు అసంపూర్తిగా మిగిలిపోయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే 2024 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయడం జరిగిందని మంత్రి అన్నారు. హెడ్ వర్క్స్ సంబంధించి మరియు వాల్ పనులు ఇంకా పూర్తి కాలేదని, అలాగే 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి వుందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం హయాంలో 11 కిలో మీటర్ల లైనింగ్ పనులు 11 సంవత్సరాలు పట్టిందని, ఇంకా 6.8 కి మీ లైనింగ్ పనులు చేపట్టాల్సి వుందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్ట్ ను త్వరగా పూర్తి చేసేలా షెడ్యూల్ ను తయారు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ కు సంబంధించి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి కాకపోయినా, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా , ఒక రూపాయి కూడా ఇవ్వకుండానే , ఎన్నికలముందు ఈ ప్రాంత ప్రజలను మభ్య పెట్టి గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కు సంబంధించి 11 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయనీ, ఈ గ్రామాలకు సంబంధించి 7 పునరావాస కాలనీలను ఏర్పాటు చేయగా, 5 కాలనీల్లో మౌలిక వసతులు 2014-19 మధ్య కాలంలో కల్పించడమే జరిగిందని, గత ఐదు సంవత్సరాలుగా పునరావాస కాలనీల్లో ఎలాంటి పనులు చేపట్టలేదని మంత్రి వివరించారు. రెండో టన్నెల్ లో తవ్విన 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు.ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. ఈ మట్టిని తొలగించాలంటే కనీసం ఆరు నెలల సమయం పడుతుందన్నారు. రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా,కనీసం 10క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్థితి ఉంది.53 టిఎంసిల సామర్ధ్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్ధితి ఉందని మంత్రి వివరించారు.ఫీడర్ కెనాల్స్ పరిస్థితి అధ్వాన స్దితిలో వున్నాయని, వీటిని పూర్తి స్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్ట్స్ నిర్వహణకు సంబంధించి ప్రతి సంవత్సరం సుమారు 980 కోట్ల రూపాయలు కేటాయించాల్సి వుండగా, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు కలిపి కేవలం 225 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. 2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకుని పూర్తి కాకుండానే , 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ ప్రజలను మోసం చేశారని మంత్రి అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ కు త్వరగా పూర్తి చేయుటకు ముఖ్యమంత్రి గారితో చర్చించి నవంబర్ మాసంలో పనుల షెడ్యూల్ ను తెల్పడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ప్రాజెక్టు ల నిర్వహణ పై అలసత్వం వహించడంతో రాష్ట్రంలో ని ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోవడం, పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్ట్స్ గేట్లు కొట్టుకుపోవడం జరిగిందని మంత్రి తెలిపారు. రాబోవు రోజుల్లో వెలుగొండ ప్రాజెక్ట్ ను త్వరగా పూర్తి చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరు అందించడం జరుగుతుంది మంత్రి తెలిపారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రకాశం జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధన్యతను ఇచ్చి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, ఎస్ఎన్ పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు, శ్రీ కందుల నారాయణరెడ్డి, శ్రీ బి.ఎన్. విజయకుమార్, డా . ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి, శ్రీ ఇంటూరు నాగేశ్వర రావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ శ్రీ లంకా దినకర్, దర్శి, యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జీ లు డా. గొట్టిపాటి లక్ష్మి, ఏరిక్షన్ బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ సహదీత్ వెంకట త్రివినాగ్, సీఈ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూతలీం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి. బట్టు సుధాకర్ రెడ్డి .మైనార్టీ సెల్ నాయకులు ఎస్కె మాబు మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి. బీసీ సెల్ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య చంటి దేశ నాగేంద్రబాబు మాజీ జెడ్పిటిసి గంగరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విధిగా మొక్కలు నాటాలి

### వేలం నిర్వహణాధికారి బి. చంద్ర శేఖర్





**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

ప్రతి రైతు విధిగా 10 మొక్కలు నాటాలని వేలం నిర్వాహణాధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పోలినేనిపాలెం గ్రామంలో నారు మళ్ళ యాజమాన్యం పొగ నాట్లు విడుపులు, అంతర్ సేద్యం, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ,ఎరువుల యాజమాన్యాల పై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పంట పండిచాలని అనది కార బ్యారన్ లు నిర్మాణం చేపట్ట వద్దని తెలిపారు. అలా చేస్తే చట్ట ప్రకారం నేరం అన్నారు . నారు మళ్ళ లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని దీని ద్వారా నాణ్యమైన నారు వస్తుందని అన్నారు. అంతే కాకుండా ట్రే విధానం ద్వారా నారు సాగు చేయాలని కోరారు. దీని వలన పంట ఒకేసారి వస్తుందని తెలిపారు. రైతు సోదరులు విధిగా పొటాష్ ఎరువు వాడాలని కోరారు. దీని వలన నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు. నారు మల్లలో విపరీతంగా మందులు వాడకూడదని చెప్పారు. పొగాకు రైతు సోదరులు విధిగా ప్రతి ఒక్కరూ10 మొక్కలు వేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. దీని వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు బోర్డు సిబ్బంది , రైతు సోదరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయండి

### కృష్ణ మాదిగ ఒంగోలులో పాల్గొనే బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

వర్గీకరణ సాధకుడు,మాదిగ హక్కుల ఉద్యమాల పితామహుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, నవంబర్ పదకొండవ తేదీన ఒంగోలు విచ్చేయుచున్న సందర్భంగా జరిగే గొప్ప బహిరంగ సభ కార్యక్రమంలో, మాదిగ ఉద్యోగ సోదరులందరు పాల్గోని విజయవంతం చేయాలని, మాదిగ ఉద్యోగుల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కత్తిఐజాక్ పిలుపునిచ్చారు. మంగళవారం స్దానిక బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో యం ఈ ఎఫ్ కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటుచేసారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా నవంబర్ 11 న కృష్ణ మాదిగ అన్న జిల్లా కేంద్రమైన ఒంగోలుకు రానున్నారని, ఆ సభలో నియోజకవర్గంలోని ప్రతి మాదిగ ఉద్యోగి పాల్గోనాలని, కృష్ణ మాదిగ మీద ఉన్న గౌరవాన్ని చాటుకోవాల్సిన అవసరం వచ్చిందని తెలియజేశారు. మందకృష్ణ మాదిగ అన్న మన హక్కుల సాధనకోసం జరిపిన ఉధ్యమం వల్ల నేడు ,మనమందరం అనేక సౌకర్యాలు,హక్కులను అనుభవిస్తున్నామన్నారు.మనందరి కోసం అగ్రభాగాన ఉండి పిడికిలెత్తి పోరాడే మందకృష్ణ నాయకత్వాన్ని బలపరుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంద భాస్కర్ , జిల్లా కమిటీ సభ్యులు చేదూరి వెంకటేష్ , యం ఆర్ పి యస్ జిల్లా నాయకులు గర్నిపూడి వినయ్, యం యస్ పి నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ క్రాకర్స్‌ని వాడండి-పర్యావరణను పరిరక్షించండి



**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 29**

దీపావళి పండుగను ఆనందంగా, ఆరోగ్యంగా జరుపుకోవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యము పర్యావరణము రెండింటికి హానికరం టపాకాయల నుండి వెలువడే నైట్రోజన్అక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరితిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తాయని తెలియజేసినారు. కావున మన ఆరోగ్యము-మన పర్యావరణము మన చేతుల్లోనే ఉందని, వాటిని రక్షించుకోవడానికి తక్కువ హాని కలిగించే "గ్రీన్ క్రాకర్స్" ఉపయోగించాలని, సాధారణ టపాకాయల కంటే "గ్రీన్ క్రాకర్స్" లో కాలుష్యకారకాలు 30% తక్కువ, ఈ గ్రీన్ క్రాకర్స్ ను గుర్తించడానికి ప్యాకెట్ మీద "గ్రీన్ ఫైర్ వర్క్స్" మరియు NEERI (National Environmental Engineering Reaserch Institute) అని రాసి ఉంటుందని, అదేవిధంగా రసాయన వివరాలు ఉంటాయని తెలియజేశారు. చివరగా ప్లాస్టిక్ దీపాలకు బదులుగా మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు విన్నవించారు.

## పేకాట స్థావరాలపై దాడులు





**పొన్నలూరు పెన్ పవర్, అక్టోబర్ 29**

మండలంలోని ముప్పాళ్ళ, చెన్నిపాడు గ్రామాలలో పేకాట ఆడుతున్నారని తెలుసుకొని ఎస్సై కే అనూక్ తన సిబ్బంది తో దాడి చేసి ముప్పాళ్ళ గ్రామంలో పేకాట ఆడుతున్న వారిలో ఎనిమిది మందిని పట్టుకొని వారి వద్ద నుంచి 2220 రూపాయల నగదును స్వాదినం చేసినట్లు తెలిపారు. చెన్నిపాడు గ్రామంలో పేకాట ఆడుతున్న వారిలో 7 గురు ని పట్టుకొని వారి వద్ద నుంచి 37,610 రూపాయల నగదును స్వాదినం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సహించేది లేదని వ్యక్తం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం స్వాధీనం




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 29**

గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అతని వద్ద నుంచి 24 (180ఎం ఎల్) క్వార్టర్లను గిద్దలూరు సీఐ సురేష్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# మంత్రికి సన్మానించిన బిజెపి నాయకులు



**పెద్ద దోర్నాల, పెన్ పవర్ అక్టోబర్.29**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సందర్శించడానికి మంగళవారం దోర్నాల విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు గారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారు ఒంగోలు పార్లమెంట్ ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి గారు రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ నాగేశ్వరరావు గారు దోర్నాల బిజెపి మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి పెద్దారవీడు బిజెపి మండల అధ్యక్షుడు బి కోటిరెడ్డి ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు కాసిం పేరా డి రమేష్ బి వివేక్ ( నాని) తదితరులు పాల్గొని శాలవా బొకేలతో ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం మంత్రివర్యులు దృష్టికి వెలిగొండ ప్రాజెక్టు తరగతిగదిగా పూర్తి అయినట్లయితే అంత మేలు జరుగుతుందని వలసలు నివారణ జరుగుతుందని పేద బడుగు వర్గ ప్రజలు ఎంతో ఆనందంగా జీవించడానికి వెంటనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరడం జరిగింది.

# కొమరోలు పోలీస్ స్టేషన్కు 200 సీసీ కెమెరాలు కేటాయింపు??

**సీసీ కెమెరాల పర్యవేక్షణలోనికి రానున్న కొమరోలు మండలం**

**కొమరోలు ప్రధాన వీధుల్లో**

**20 సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు.**

**అన్ని గ్రామాల వెలుపల రాకపోకలను కవర్ చేసే వి ధంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సూచనలు.**

**అన్ని దైవ మందిరాల ఆవరణలలో సీసీ కెమెరాలు ఏర్పాటు.**

**దొంగతనాలు ఆగతాయిల రాగడాలు , అసాంఘిక కార్యకలాపాల నివారణకు పటిష్ట చర్యలు.**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 29**

కొమరోలు పోలీస్ స్టేషన్కు 200 సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కేటాయించినట్లుగా సమాచారం. కొమరోలు మండలంలో ఇటీవల పలు దేవాలయాల్లో చోరీలు జరిగాయి .అలాగే నల్లగుంట్ల, వెన్నంపల్లి తదితర గ్రామాలలో కూడా దొంగతనాలు జరిగాయి. వాటిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . కాగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రమాదాల నివారణకు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటున్నదని అందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్కు సీసీ కెమెరాలు కేటాయిస్తున్నట్లుగా సమాచారం. అందులో భాగంగా జిల్లా పోలీసు ఉన్నత అధికారులు కొమరోలు పోలీస్ స్టేషన్ కు 200 సీసీ కెమెరాలు కేటాయించినట్లుగా తెలిసింది. వాటిల్లో 20 సీసీ కెమెరాలు కొమరోలు లోని ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాక కొమరోలు పట్టణంలోని పలు వీధులతో పాటు సీసీ కెమెరాలు లేని మందిరాలలో కూడా ప్రభుత్వపరంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని తెలిసింది. ఇక మండలంలోని అన్ని గ్రామాల వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులు గ్రామాలలోని ప్రవేశించటం, బయటికి వెళ్లడం లాంటి దృశ్యాలు చిత్రీకరించబడే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని తెలిసింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాల నివారణకు పోలీసులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, చోరీకి పాల్పడిన దొంగలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు దోహదపడగలరని పోలీసులు భావిస్తున్నారు. కొమరోలు లోని వీధులలో ,గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఆగతాయిల ఆగడాలను, అసాంఘిక కార్యకలాపాలను, దొంగతనాలను నివారించేందుకు పోలీసులకు సౌకర్యంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. కొమరోలు మండలంలో 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారనే సమాచారం తెలియడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసుల ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.




# పంటసాగులో అధికఖర్చు అదుపునకు రైతులకు సూచనలు చేసిన వ్యవసాయశాఖ

## చిమిడితిపాడు, పొట్లూరు, స్వర్ణాజీపురం, పాజర్లలో పొలం పిలుస్తోంది

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 29:**

పంటను బట్టి వ్యవసాయ శాఖవారు చూసించిన మోతాదు మాత్రమే వాడి అధిక ఖర్చును అదుపు చేసుకోవలసిన బాధ్యత ఎంతో ఉందని, రైతులు వ్యవసాయశాఖ వారి సూచనలతో పంటలసాగు చేసుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందాలని మండల వ్యవసాయ అధికారి బి.రవి కుమార్ అన్నారు. మంగళవారము చిమిడితిపాడు మరియు పొట్లూరు; రైతు సేవా కేంద్రాల పరిదిలోని; స్వర్ణాజీపురం మరియు పాజర్ల; గ్రామాలలో ఏవో.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వరిలో నారుమడి నిర్వహణ; ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ విత్తన మొలకశాతం ఆదారంగా విత్తనం మోతాదు నిర్ణయించబడుతుందని, సాదారణంగా ఒక ఎకరా పొలానికి 5 సెంట్ల నారుమడి సరిపోతుందన్నారు. ఖరీదు ఎక్కువ కాబట్టి పంటను బట్టి వ్యవసాయ శాఖవారు చూసించిన మోతాదు మాత్రమే వాడి అధిక ఖర్చును అదుపు చేసుకోవలసిన బాధ్యత ఎంతో ఉంది. ఏదేని విత్తనం తెచ్చుకున్న వెంటనే మొలక శాతం చూసుకోవాలి. దీనికి గాను 100 విత్తనాలను తీసుకొని నానబెట్టి ముందు రోజు మొలక కట్టి, మరుసటి రోజు 100 విత్తనాలలో ఎన్ని విత్తనాలు మొలక వచ్చాయి ఎన్ని విత్తనాలు మొలక రాలేదు చూసుకొని విత్తన మోతాదును నిర్ణయించుకోవాలన్నారు. విత్తనాన్ని ముందుగా విత్తన శుద్ధి చేసుకోని, ఒక కేజి విత్తనానికి 1 గ్రాము కార్బెండాజైమ్ వాడి 1టన్ను పశువుల ఎరువు, 2



కేజీల నత్రజని (విత్తడానికి ముందు 1 కేజి , విత్తిన 10-12 రోజుల తరువాత 1 కేజి ), 1 కేజి భాస్వరం , 1కేజి పొటాష్ వాడి 5 సెంట్ల నారుమడిని తయారు చేసుకోవాలన్నారు. నారుమడిలో జింకు ధాతు లోపంను గమనించినయెడల 2 గ్రాం/లీటర్ వాటర్ కి కలిపి పిచికారి చేయాలన్నారు. విత్తిన 15-20 రోజుల తరువాత సైహాలోఫోప్-పీ-



బ్యూటీల్ 2 ఎం.ఎల్ /లీటర్ నీటికి కలిపి వాడాలన్నారు. కార్బోఫ్యూరం గ్రానులెస్ 3జీ ట 160 గ్రాం/సెంట్ నారుమడికి నారు పీకడానికి 7 రోజుల ముందు వాడాలని తెలిపి, అగ్గితెగులు ఉన్న యెడల ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాం/లీటర్ , పాముపొడ తెగులు ఉన్నయెడల హెక్సకోనాజోల్ 2 ఎం.ఎల్ /లీటర్ వాడి నివారించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు వెంకట్రావ్, స్వర్ణ రైతులు పాల్గొన్నారు.

# రైతులు సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ చెల్లించాలి

## వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 29**

బేస్తవారిపేట మండలంలోని బసినేపల్లి గ్రామం మరియు జెన్నివారిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాదికారిణి జక్కం మెర్సీ గారి ఆధ్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంది పంట ను పరిశీలించి కంది లో కలుపు ను అంతర కృషి చేయటం ద్వారా నివారించుకోవచ్చు అని మెర్సీ రైతులకు తెలియజేశారు.2014 నుంచి 2019 కి మధ్యలో ఉన్న పద్ధతిని ఈ సంవత్సరం రబీ సీజన్ నుంచి ఇన్సూరెన్స్ కంపెనీలతో అమలు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. బ్యాంకుల ద్వారా గాని,మీసేవ సెంటర్ ద్వారా గానీ రైతులే తాము సాగు చేసిన పంటలకు ప్రీమియం చెల్లించి తమ పంటలకు బీమా చేయించుకోవాలిని తెలిపారు. ఇందుకుగాను డిసెంబర్ 15వ తారీకు చివరి తేదీ అని తెలిపారు.అలాగే విత్తనోత్పత్తి కోసం మొక్కజొన్న వేసిన రైతులు సదరు కంపెనీ ద్వారా



అగ్రిమెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో పొగాకు పంట అధికంగా సాగు చేయడం వలన దానికి ధర తగ్గే అవకాశం ఉన్నందున దానికి ప్రత్యామ్నాయంగా కంది మినిమం పంటలను వేసుకోవాల్సిందిగా ఆమె తెలియజేశారు. పట్టు పరిశ్రమ ఫీల్డ్ అసిస్టెంట్ డి వి శివ రామయ్య మాట్లాడుతూ మల్బరీ షెడ్ కి ఫుల్ కాస్ట్ 4,50,000 కు గానూ, 3,50,000 సబ్సిడీ ఒసీ, బి సి లకు , ఎస్సి, ఎస్టీ రైతులకు 4,05,000 శాతం సబ్సిడీ ఉందని రైతులు వినియోగించుకోవలసింది గా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ, పట్టు పరిశ్రమ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ శివ రామయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# మృతుల కుటుంభాలకు ముస్తాఖ్ అహ్మద్ పరామార్శ





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

గత శనివారం రోడ్డు ప్రమాధంలో మృతి చెందిన పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మొగల్ అక్రంబేగ్ కుమారుడు మొగల్ అఫ్రోజ్ , షేక్ బాష కుమారుడు షేక్ నూర్ మహ్మద్ కుటుంభాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా సయ్యద్ ముస్తాఖ్ అహ్మద్ పరామార్శించారు.ఇద్దరు యువకులు సమాజ స్పృహ కలిగి ఉండి అందరితో లౌక్యంగా ఉండేవారని తెలిసిందని,ఆ ఇద్దరు మిత్రులు అకాల మృతి చెందడం బాధకరమని ,వారి తల్లిదండ్రులకు సానుభూతి తెలిపారు.మీ కుటుంభాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు.అనంతరం దువా చేసి వారికి శాంతికలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం యూత్ సొసైటి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,షేక్ ఇలియాజ్ ,ముస్లీం మతపెద్దలు మౌలాన హిదయతుల్లా,మౌలాన మహ్మద్ హుస్సేన్ ,మౌలాన జుబుర్ ,మొగల్ కరిముల్లాబేగ్ ,మునాఫ్ ,షేక్ సత్తార్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ఆదేశాలతో జంగిల్ క్లియరెన్స్ పనులు

## పనులు చేయించిన సర్పంచ్, పంచాయితీ అధికారులు





**గుడ్లూరు పెన్ పవర్, అక్టోబర్ 29:**

మండల కేంద్రమైన గుడ్లూరులో మర్రిచెట్టు స్కూల్ వద్ద నుండి గ్రంథాలయం వరకు గల రహదారిలో జంగిల్ క్లియరెన్స్ పనులను ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు ఆదేశాలతో స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ మంగళవారం చేయించారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు గ్రంథాలయం ఎదురు రహదారిలో నీరు నిల్వ ఉండి, ఆ రహదారిలో ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతూ, దోమలకు ఆవాసాలుగా మారడంతో స్థానికులు సమస్యను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. దీనితో స్పందించిన ఎంపీడీవో వెంటనే ఆప్రాంతాన్ని పరిశీలించి, స్థానిక సర్పంచ్ కు, పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇవ్వటంతో హుటాహుటిన అక్కడ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షపు నీటితో పాటు కొన్నిచోట్ల ఇళ్లలోనే వృధా నీరు కూడా రోడ్లపైకి వస్తూ ఉండటంతో రోడ్లపై నీరు నిల్వ ఉంటుంది. ఇలా అధిక సమయం రోడ్లపై నీరు నిల్వ ఉండి మట్టి పేరుకుని కింద ఉన్న సిసి రోడ్డు కూడా కనబడకుండా పోయి మట్టి రోడ్డుగా దర్శనమిస్తూ, బురదమయంగా మారినది. పారిశుధ్యపనులతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపించడానికి వెళ్లిన సర్పంచుకు స్థానికుల నుండి కొంత సమయం ఆటంకం ఏర్పడింది. సైడు కాలువలు నిర్మించిన తర్వాతే పారిశుద్ధ్య పనులు చేపించాలని స్థానికులు సర్పంచ్ కు ఎదురు తిరగడంతో, కొంత సమయం పనులకు ఆటకం కలిగింది. స్థానికులతో చర్చించిన అనంతరం సర్పంచ్ పారిశుద్యపనులను, జంగిల్ క్లియరెన్స్ పనులను చేయించి, సీసీ రోడ్డు మీదకు వృదానీరు రాకుండా ఇరువైపులా గాడి తీయించి, రోడ్డుపై ఉన్న మట్టిని పూర్తిగా తొలగించారు. ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేయించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించడంతో అదే రహదారిలో ప్రయాణించే కాలనీలవాసులకు, మర్రిచెట్టు వద్ద ఉన్న స్కూల్ విద్యార్థులకు, ఎస్.సీ హాస్టల్ విద్యార్థులకు, అటునుండి గ్రంథాలయంకు వచ్చే చిన్నారులకు ఉపశమనం లభించినట్లు అయ్యింది.

# అక్కపల్లె ఫీడర్లలో నేడు విద్యుత్ అంతరాయం

## బేస్తవారిపేట విద్యుత్ ఏఈ సన్యాసిరావు

**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 29**

అక్కపల్లి 33/11 సబ్ స్టేషన్ పరిధిలో మరియు 33/11కేవీ మోక్షగుండం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా కు బుధవారం అంతరాయము ఏర్పడినట్లు బేస్తవారిపేట ఏఈ సన్యాసిరావు తెలిపారు.మోక్షగుండం, పందిళ్ళపల్లి, పెంచికలపాడు, పూసలపాడు గ్రామాలకు మరియు ఆక్కపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ కు అంతరాయము కలుగును . కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు బుధవారం విద్యుత్ సిబ్బందితో సహకరించాలన్నారు.

# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

## ఎస్.ఐ వి.వెంకట్రావు




**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 29**

దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా సంబంధిత ప్రభుత్వం వారి నుండి లైసెన్స్ పొంది, నిర్దేశించిన ప్రదేశాలలోనే బాణాసంచా విక్రయాలు చేయవలెనని, ఆవిధంగా కాకుండా ఇష్టానుసారంగా విక్రయాలు చేసినట్లయితే కఠిన చర్యలతో పాటు, చట్టపరమైన కేసులను ఎదుర్కొనవలసి వస్తుందని స్థానిక ఎస్.ఐ వి.వెంకట్రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకట్రావు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా గుడ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం వారిచే మూడు రోజులపాటు తగిన లైసెన్స్ పొందిన వారు బాణాసంచా అమ్మకాలు తగిన జాగ్రత్తలు తీసుకుని నిర్వహించాలని సూచించారు. ఇసుక మరియు నీళ్లు మరియు తదితర ఫైర్ ఆర్పే పరికరాలను కలిగి ఉండి తగిన జాగ్రత్తలతో అమ్మకాలు జరుపవలెనన్నారు. మండల కేంద్రములోగాని, గుడ్లూరు పరిసర గ్రామాలలో గానీ లైసెన్స్ లేకుండా షాపులలో ఇతర ప్రదేశాలలో బాణాసంచా అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునన్నారు. కావున ఎవరు కూడా షాపులలో, ఇళ్లల్లో బాణాసంచా పేలుడు పదార్థాలు పెట్టి, ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలన్నారు. ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడునన్నారు. మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖసంతోషాలతో దీపావళి పండుగ పర్వదినాన్ని జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మందులు కాల్చేటప్పుడు చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# వెలుగొండ ప్రాజక్ట్ను సందర్శించిన ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 29**

జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ పనులను మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులతో కలసి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పరిశీలించారు వెలుగొండ ప్రాజెక్ట్ ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచయని దీని ద్వారా గిద్దలూరు ప్రాంతానికి సాగు ,త్రాగు నీరు ఇవ్వాలని మంత్రులను అశోకరెడ్డి కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# లైసెన్స్ లేకుండా భారీగా బాణా సంచా విక్రయాలు...

**మామూళ్ల మత్తులో జోగుతున్నా అధికారులు... -అనుమతులు లేని షాపుల పై చర్యలు ఎందుకుతీసుకోరు...**

**ఫిర్యాదు చేసిన స్పందించిన రెవెన్యూ అధికారులు -ప్రమాదం సంభవిస్తే బాధ్యలు ఎవరు...?**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

స్థానిక రూరల్ పరిధిలోని క్రాకర్స్ దుకాణాల లైసెన్స్ మంజూరు జరగకుండానే దరఖాస్తు చేసుకోకుండానే షాపు ప్రత్యక్షమైంది. పట్టణంలోని జాతీయ రహదారికి అనుకొని గతంలో దీపావళి మందులు అమ్మే ఒక షాపు యజమాని ఖాళీ చేసి వెళ్లిపోయిన షాపులో పర్మిషన్ లేకుండా ఒక వ్యక్తి గత రెండు వారాల నుండి ఎదేచ్ఛగా కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తున్న అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. రెవిన్యూ అధికారులు సదరు వ్యక్తులను పిలిపించి మమ అన్నట్లు... అలానే సంబంధిత పోలీసు అధికారులు సైతం పిలిపించి వెనుక ఉన్న గూడెం లో అమ్ముకోమని సలహా ఇచ్చినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని లాగా అన్నీ ఉన్న షాపులకు అన్ని వున్న వేధింపులు చేసే అధికారులు లైసెన్స్ లేకుండానే యధేచ్ఛగా కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తూ నిబంధనలకు నీళ్లు వదిలి, ఫైర్ అరేంజ్మెంట్స్ లేకుండా ఉన్న ఆ షాపుపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం ఆస్తి నష్టం భారీగా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ షాప్ విషయంలో పైల అధికారులు కనీసం తనిఖీలు కూడా చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై జిల్లా అధికారులకు చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయి అధికారులకు కొంతమంది ఫిర్యాదు చేయగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు చిలకలూరిపేట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వచ్చి జనాన్ని లోపలే ఉంచి షట్టర్ లాగి వెళ్లిపోయారు. వారు అటు వెళ్లారో లేదో షాపు చెందిన అయ్యావారు షట్టర్ లాగి తన వ్యాపారాన్ని యదేచ్ఛగా వ్యాపారం చేసుకోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కనీసం ఫైర్ సేఫ్టీ ,కూడా లేకుండా యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు యధా రాజా తథా ప్రజా అన్నట్లు అధికారులు తీరు అలా ఉంటే.... వ్యాపారస్తులు తీరు ఇలా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాలపై స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపించినట్లు తెలుస్తుంది.

## రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలి

**మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్**



**లింగసముద్రం పెన్ పవర్, అక్టోబర్ 29**

రైతులు లాభసార్ట్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పురుగుమందుల వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డి పాలెం, ఎర్రారెడ్డిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు రేణుక, శ్రీహరి రైతులో తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య..




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 29**

గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య ,రాచర్ల పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ లో పెండ్డింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండ్డింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్ట్ కి పంపాలి అన్నారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్ప క్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడా లి అన్నారు. ముఖ్యంగా గంజాయి ,పేకాట ,గుటక పై ప్రత్యేక నిఘ పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చెయ్యాలి అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి ఆదేశించారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన కమిషనర్ పీ.శ్రీ హరి బాబు

**పన్నుల బకాయిలపై రెవిన్యూ అధికారులు,సచివాలయ అడ్మిన్ లతో కమిషనర్ సమీక్ష సమావేశం...**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

పురపాలక సంఘం పరిధిలో సిటీజన్ చార్టర్ ను పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా; ఇంటి నంబర్ల కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసెస్మెంట్ తదితర విజ్ఞాపనలు; వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ పి,శ్రీహరి బాబు పేర్కొన్నారు, పుర పాలక సంఘం పరిధిలోని 2024 -2025 సంవత్సరమునకు సంబంధించి ఆస్థి పన్ను, కుళాయి పన్ను, కమర్షియల్ భవనాల పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సచివాలయ అడ్మిన్ లను ఆదేశించారు. పుర పాలక సంఘం పరిధిలోని రెవెన్యూ అధికారులు ,29 సచివాలయ అడ్మిన్ లతో స్థానిక మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంటి పన్నులు,నీటి;పన్నుల, బకాయిలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి బాబు సచివాలయం వారీగా అడ్మిన్ ల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిర్దేశించిన విధానాలను అవలంబించి వసూళ్ల ప్రక్రియకు రెవెన్యూ సిబ్బంది అంతా కృషి చేయాలని సూచించారు.దీర్ఘ కాలంగా చెల్లించని యెడల అటువంటి మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ యాక్ట్ 1965 ప్రకారం వారి యొక్క నీటి కుళాయి కనెక్షన్ తొలగించడంతో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని వారికి హెచ్చరించాలని ఆదేశించారు. పట్టణ వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని రెవిన్యూ అధికారులు, సచివాలయం అడ్మిన్ లు, పన్ను బకాయిల పై దృష్టి సారించి పన్నులు వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను పర్యవేక్షిస్తూ మున్సిపల్ ఆదాయం పెంచేందుకు రెవెన్యూ అధికారులంతా కృషి చేయాలని అన్నారు, ఆర్.ఓ., ఆర్ ఐ లు రోజు వారి వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించి నివేదిక సమర్పించాలని,ప్రతి వారం సాధించిన ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ శ్రీ హరి బాబు హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవిన్యూ అధికారి సుబ్బారావు, రెవెన్యూ ఇనిస్పెక్టర్లు షేక్ ఖాదర్, గిరి, సచివాలయ అడ్మిన్ లు పాల్గొన్నారు.

# జగన్ తప్ప అంతా అభివృద్ధి గురించే మాట్లాడుకుంటున్నారు

**లింగంగుంట్లలో పలు అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29:**

జగన్మోహన్ రెడ్డి తప్ప అందరు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించే మాట్లాడుకుంటు న్నారన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఉద్దేశించిన పల్లె పండుగతో జరుగుతున్న పనులు చూసి చర్చించుకోవడంతో పాటు ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారన్నారు. మంగళవారం చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు జగన్‌కు తప్ప అందరికీ కనిపిస్తున్నాయంటూ చురక లు వేశారు. 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించిన, తీర్మానాలు చేయించి అభివృద్ధి పనులు మొదలు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని ప్రతిఒక్కరు అభినందిస్తున్నారని అన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూసిన రోడ్లు, డ్రైనేజీల సమస్యలు తీరడం పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారని, కనీసం ఇవన్నీ చూసిన తర్వాత అయినా వైకాపా నేతలకు మంచి బుద్ధి రావాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ లో పోష్ యాక్ట్ పై అవగాహనా సదస్సు

**చీరాల, అక్టోబర్ 29, పెన్ పవర్**



చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో పోష్ యాక్ట్2013 పై, అవగాహనా సదస్సు ను నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతు ల లక్ష్మణరావు లు సంయుక్తం గా తెలియజేశారు. సెక్సువల్ హెరాస్మెంట్ ఆఫ్ ఉమన్ ఎట్ వర్క్ ప్లేస్ (ప్రివెన్షన్, ప్రొహిబిష న్ అండ్ రిడ్రసల్)యాక్ట్ 2013 పై కళాశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో మహిళా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, కళాశాల ఇంటర్నల్ కంప్లెయిం ట్ కమిటీల ద్వారా, విద్యార్థిను లకు సురక్షణ వాతావరణంలో, తమ విద్యార్జనకు కావలసిన సదుపాయాలను కలుగ జేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఐసిసి కమిటి ప్రిసైడింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. నాగ ధన లక్ష్మి మాట్లాడుతూ, సెక్సువల్ హెరాస్మెంట్ ఎలా ఉంటుంది, ఎలా ఫిర్యాదును సమర్పించా లి, ఫిర్యాదును ఎలా పరిష్కరి స్తారు అనే తదితర విషయాల పై, విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యా ర్థులకు భన్వరి దేవి, కవిత శ్రీవాత్సవాల వీడియో క్లిపిం గ్లను చూపించి, పోష్ యాక్ట్ 2013 గూర్చి వివరంగా తెలి య జేశారు.కార్యక్రమంలో కళాశాల ఐసిసి కమిటి సభ్యు లు జె. కవిత, యస్.కె రజియా సుల్తానా, యం. ప్రసన్న కుమారి, విద్యార్థినీ, విద్యార్థులు పా ల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ జాతీయ బాక్సింగ్ పోటీలకు ఏఎంజీ విద్యార్థుల ఎంపిక..





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎంజీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 19 విభాగంలో బాల, బాలికలకు రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 27 నుండి 29 వరకు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఏఎంజీ విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు . కాగా బత్తుల అమృతమయి, కాకి అభిషేకులు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. వీరిద్దరూ త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని బాక్సింగ్ లో తలపడనున్నారు. వీరితోపాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న పోట్ల గోపి , సింధులు రజిత, హేమీమా , సాధనలు కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీలలో గుంటూరు జిల్లా ఓవరాల్ చాంపియన్షిప్ రన్నర్స్ సాధించేందుకు విశేష కృషి చేశారు. వీరిని ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ మహంతి , ఉపాధ్యక్షులు ఎడ్విన్ పాల్, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహ రావు , పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ కుమార్ , జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాలరావు ,సాప్ బాక్సింగ్ కోచ్ విశ్వనాథ్, ప్రిన్సిపాల్ కృపాదానం, పిఈటిలు కే.రాజు , రాజేష్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## వార్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ పి శ్రీహరి బాబు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

మున్సిపాలిటీ పరిధిలో గల 27,28 వార్డుల సచివాలయాలను బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు అకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా సిబ్బంది హాజరు రిజిష్టర్‌లో సిబ్బంది సంతకాలు పరిశీలించారు,సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావాలని అన్నారు.సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీల సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలుంటాయని స్పష్టం చేశారు,ప్రతి నేల ఒకటో తేదీన పంపిణీ చేసే సామాజిక పింఛన్లు ప్రభుత్వ మార్గ ధర్శకం ప్రకారం పంపిణీ చేయాలని అన్నారు

## ప్రతిఒక్కరికి ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా నైపుణ్య శిక్షణ

**రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉద్యోగ మేళాను సందర్శించిన ప్రత్తిపాటి**

**ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ.**

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

రాష్ట్ర యువతరంలో ప్రతిఒక్కరి ఉద్యోగం లేదా ఉపాధికల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన 6 విధానాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోగలిగితే యువతలో నిరుద్యోగం అన్నమాటే ఉండదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట ఎన్ఆర్టీ సెంటర్‌లోని మోడరన్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగులతో మాట్లాడారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జాబ్ ఫస్ట్ అనే నినాదంతో కూటమి ప్రభుత్వం రానున్న అయిదేళ్లలో 20లక్షలమంది ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంద ని అన్నారు. పెద్దఎత్తున వచ్చే లక్షలకోట్ల పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, వాటి అనుబంధ విభా గాల్లో ఉద్యోగాలు అందుకునేలా నైపుణ్యాలు పెంచుకుంటే అంతకంటే ఎక్కువమందికే అవకాశా లు కల్పించవచ్చన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు ఉద్యోగాల కోసం వచ్చే రోజులు త్వరలోనే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాదంలో టిడిపి సీనియర్ నాయకుడు దేవరపు హనుమంతరావు మృతి చెందారు





**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 29**

నుచ్చుపొద గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త దేవరపు హనుమంతరావు మరణం తెలుగుదేశం పార్టీకి అలాగే నుచ్చుపొద గ్రామానికి తీరని లోటు వారు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి వారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నామని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖులు తెలిపారు.

# హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 29**

పొదిలి మండలంలోని మాదాల వారి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ ఓంకార్ పై ఈనెల 29వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడైన పొల్ల రమేష్ ను అరెస్టు చేశామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన చెప్పారు మాజీ సర్పంచ్ ఓంకార్ హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడైన రమేష్ పరారీలో ఉన్నారని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం రమేష్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు అరెస్టు చేసిన రమేష్ ను స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఎస్సై వేమన తెలిపారు.

# శబరిమలలో నిరంతర అన్నదానం

### ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు గురుస్వామి

### ఉచిత అన్నప్రసాదానికి దాతలు సహకరించాలి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 29**

మండల మకరదీక్షల ప్రారంభకాలం నుండి జ్యోతి దర్శనం వరకు శబరిమలకు సమీపంలోని శివుని ఆలయంలో నిరంతర అన్నదానం నిర్వహించనున్నట్లు ఏబిఏపీ రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు గురుస్వామి తెలిపారు. మండల మకరదీక్షలు ప్రారంభమవుతున్న శుభ తరుణంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జిల్లా కార్యవర్గ సమావేశం ఇటీవల నెల్లూరులో నిర్వహించినట్లు తెలిపారు. సమావేశం జిల్లా కార్యవర్గ సమావేశం ఏబీఏపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె మాల్యాద్రి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీహరిరెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులుగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు శంకరాచార్యులు గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా శంకరాచార్య గురుస్వామి మాట్లాడుతూ ఎరుమేలి (శ్రీధర్మశాస్త్ర క్షేత్రం) నుండి పంబకు వెళ్ళే దారిలో చాలకాయం, నీలక్కల్ ( శివా టెంపుల్ ) కు 5 కి. మి దూరం లో " నారాయణ తోడు " అనే ప్రాంతం వద్ద ఏబీఏపీ జాతీయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కేంద్రం గురించి దాతల సహాయాన్ని అర్థించారు. తదుపరి ఏఎంసీ కరపత్రము ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు, బాపూజీ గురు స్వామి, ఎస్ఇసీ సభ్యులు రంగరాజు, పి వేంకటేశ్వర, తుమ్మలపెంట పిఆర్ఓ చిరంజీవి, ఏ కృష్ణ, అడవిలో శివాలయం అన్నదాన నిర్వాహకులు నాగిరెడ్డిస్వామి, డీఈసీ సభ్యులు శ్రీనివాసరావు గురుస్వాములు, ఏబీఏపీ కార్యకర్తలు అన్నగారి పాలెం గ్రామపెద్దలు, తుమ్మలపెంట గ్రామపెద్దలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.




# అభ్యుదయ భావాలు కలిగిన విద్యావంతుల సంఘమే పట్ట భద్రుల సంఘం

### ఒంగోలు డివిజన్ సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ మహమ్మద్ జాఫర్ సాదిక్

### అమ్మ పేరుతో ఒక మొక్క కుమార్తె పేరుతో ఒక పొదుపు ఖాతా లక్ష్యం

**వేటపాలెం, అక్టోబర్ 29,పెన్ పవర్**

అభ్యుదయ భావాలు కలిగిన విద్యావంతుల సంఘ మే పట్ట భద్రుల సంఘం అని, ఇటువంటి సామాజిక సేవా దృ క్పథం కలిగిన సంఘం గురించి వినటం, చూడటం ఇదే నని, పట్టభద్రుల సంఘ సామాజిక సేవాదృక్పథాన్ని, ఒంగోలు డివి జన్ సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ప్రశంసించారు. వేటపాలెం తపాలా శాఖ ఆధ్వర్యంలో, సారస్వత నికేతనం నందు, ఖాతాదారుల సమీకృతం సేవల సమ్మేళనం అనే కార్యక్రమాన్ని, తపాలా సేవలు, తపాలా కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళి, వారికి అవగాహన కల్పించడ మే లక్ష్యంగా, వేటపాలెం సబ్ పోస్ట్ మాస్టర్ షేక్ రేష్మ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు.ముఖ్య అతిధిగా ఒంగో లు డివిజన్ సీనియర్ సూపరింటెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ మహమ్మద్ జాఫర్ సాదిక్, విశిష్ట అతిధులుగా చీరాల సబ్ డివిజన్ సూపరింటెండెం ట్ గుడిమెట్ల శ్రీనివాసరావు, సెక్రెటరీ, ఏపీ సర్కిల్ భారతీ య మజ్దూర్ సంఘ్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ సి హెచ్.వెంక య్య, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, వైద్య ఆరోగ్య శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు నున్నా శివప్రసాదరావు, పట్టభద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సాదిక్ మాట్లా డుతూ, వేటపాలెం గ్రామంలో తపాలాసేవల సమీకృత సమ్మే ళనం నిర్వహించడం అనేది చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం సారస్వత నికేతనం నందు జరగటం ,ఈ గ్రంథాలయాన్ని సందర్శించ టం, చాలా సంతోషంగా ఉంద న్నారు. అయితే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, అతి గొ ప్ప విషయం, 102 మంది సుక న్య సమృద్ధి యోజన పథకం లో చేరిన ఖాతాదారులను, ఒక చోటకు చేర్చి, వారికి అకౌం ట్ పుస్తకాలు అందజేయడమే కాకుండా, ప్రతి ఒక్కరికి ఒక మొక్కను అందజేయడం చా లా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమం ఏర్పాటుకు పోస్టల్ సిబ్బందిని ప్రోత్సహించి, మొ దటి కిస్తీ కట్టి ఆర్థిక సహకారం అందించిన,పట్టభద్రుల సంఘా నికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి అభ్యుదయ భావా లు కలిగిన, విద్యావంతుల సంఘాన్ని చూడటం, వినటం ఇదే అని,20 ఏళ్ల చరిత్రలో ఈ ప్రాంతంలో, ఇటువంటి సమ్మే ళనకార్యక్రమం ఏర్పాటు





చేయ డం అనేది జరగలేదన్నారు. అ ది కూడా పట్టభద్రుల సంఘం వారి ప్రోత్సాహమూలంగానే జరిగిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సుక న్య సమృద్ధి యోజన పథకం, ప్రతి ఇంటా కుమార్తె పేరుతో ఒక పొదుపు ఎకౌంటు, అదే విధంగా అమ్మ పేరుతో ఒక చెట్టు అనే ఒక నినాదంతో, ఈ కార్యక్రమం చేయడం ఆనంద దాయకంగా ఉందన్నారు. శ్రీని వాస్ మాట్లాడుతూ,వేటపాలెం గ్రామంలో ఈ పథకానికి ప్రేరణ ను కల్పించి, పొదుపు చేయు టకు ప్రోత్సాహం అందించిన, పట్టభద్రుల సంఘానికి, కార్య క్రమం జరుగుటకు, కృషి చేసిన రేష్మ, తేజ, రవికుమార్ లను ప్రత్యే కంగా అభినందించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంక ట సుబ్బారావు మాట్లాడుతూ, మొదటగా రేష్మ బృందం, మా సంఘాన్ని సంప్రదించి, పథకం లో చేర్పించడానికి సహకారం అందించమని కోరినప్పుడు, చాలా అద్భుతమైన పథకమ ని, మహిళల్లో పొదుపు పై అవ గాహన కల్పించే విధంగా ఉండ టమే కాకుండా, బాలికల ఉన్న త చదువులకు, భవిష్యత్ లో వారి వివాహ కార్యక్రమాలకు, పొదుపు ఉపయోగ పడుతుం దని,అర్థం చేసుకుని సహకారం అందించామన్నారు. అదేవిధం గా తపాలాశాఖ అందజేస్తున్న అత్యధిక వడ్డీ శాతం ను గమ నించి, 102 మందికి పొదుపు చేస్తే కలిగే, ప్రయోజనాలపై అవగాహన కల్పించి, వారికి మొదటి కిస్తీని సంఘం ద్వారా అందజేయుటకు సంసిద్ధత తెలియచేశామన్నారు. అయి తే రేష్మ ఆధ్వర్యంలో, తేజ, రవికుమార్ తదితరులు, పట్టుదలగా ఈ కార్యక్రమ తాలూకా, డాక్యుమెంటరీని తయారుచేసి, మధ్యతరగతి ప్రజలకు, అదేవిధంగా ప్రతి పాఠశాలలో అవగాహన సద స్సులు నిర్వహించి, ఇంతమం దిని సమీకరించి, వారిచే ఈ సుకన్య సమృద్ధి యోజన పథ కాన్ని ప్రారంభించేలా, కృషి చే సినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.పట్ట భద్రుల సంఘ ఆశయం మహి ళల సాధికారత, వారిలో పొదు పు ప్రోత్సాహం పెంపొందించే అంశాన్ని, ప్రజల దృష్టికి తీసు కువెళ్లి, కార్యక్రమాన్ని విజయ వంతమైనందుకు ఎంతో అభి నందించారు. సంఘ సభ్యుల సహకారాన్ని కూడా అభినం దించారు. కార్యక్రమంలో శివ ప్రసాద రావు మాట్లాడుతూ, పొదుపు ఖాతాదారులను, ఇం త మంది బాలికలను కూడా ఒ కచోట చేర్చి,ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన త పాలాశాఖ వారిని అభినంది స్తూ, కార్యక్రమ ప్రోత్సాహ కర్త లైన పట్టభద్రులసంఘాన్ని అభి నందించారు. ఈ సందర్భంగా సాదిక్, ప్రతి ఖాతాదారులకు, ఖాతా ప్రారంభ పుస్తకాన్ని, ఒ క మొక్కను అందజేసి, పథకం పూర్తి నియమ నిబంధనలను, మరొకసారి తెలియజేసి, మరొ క్కసారి ఇటువంటి పథకాన్ని మరల ప్రజల్లోకి తీసుకువెళ్లి, మరో వందమందికి కూడా ప్రోత్సాహం కింద, రు.25వేలు ఇవ్వడానికి సంసిద్ధత తెలియ జేసిన, పట్టభద్రుల సంఘం అ ధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బా రావుకి, సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి, పొదుపు పథకాలను డాక్యుమెంటరీ రూపంలో, ఖాతాదారులకు సంపూర్ణ అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో భారత తపాలా పేమెంట్ విభాగ బ్యాం క్ మేనేజర్ వంశీకృష్ణ, పరిసర ప్రాంత పోస్టల్ సిబ్బంది జగదీ ష్ , బ్రహ్మయ్య , తపాలా శాఖ ఏజెంట్లు పట్టభద్రుల సంఘ సభ్యులు ప్రత్తి శరత్ బాబు, చుండూరు మురళీకృష్ణ, మస్తా న్ రెడ్డి, ఖాతాదారులు, లైబ్రరీ కార్యదర్శి శ్రీనివాసరావు, వల్లి, పద్మజ తదితరులు పాల్గొన్నా రు.

# అప్పన్న ప్రసాదాల నాణ్యత తనిఖీ చేసిన ఈఓ త్రినాథ రావు





- భక్తుల సంతృప్తి లక్ష్యంగా పనిచేయాలి
- ప్రసాదాల కైకార్యపరులకు నిత్య అన్నప్రసాదం అధికారులకు పలు సూచనలు

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 29 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు మంగళవారం భక్తులు స్వీకరించే ప్రసాదాల నాణ్యతను తనిఖీ చేశారు. ప్రసాదాల విక్రయ కేంద్రం వద్దకు వెళ్లి, ప్రసాదాలు నాణ్యత ఎలా ఉందంటూ ఆరా తీశారు. ప్రసాదాల తయారీ కేంద్రంకు వెళ్లి తయారు చేస్తున్న ప్రసాదాలను ఆకస్మిక తనిఖీ చేశారు. లడ్డు నాణ్యమైన రుచితో ఉండాలని ఆదేశించారు. నిత్య అన్న ప్రసాదం భక్తులందరికీ సంతృప్తి కలిగే విధంగా ఉండాలని ఇన్చార్జి ఏ ఈ ఓ ఇంచార్జ్ పిల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. ప్రసాదాల తయారీ కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ పట్నాల సూర్యనారాయణ మిల్లు అసిస్టెంట్ కాశీ పైడిరాజులు ప్రసాదములో వినియోగించవలసిన జీడిపప్పు డబ్బాను దొంగచాటుగా తరలించినట్లు వచ్చిన అభియోగంపై ఈవో త్రినాధరావు వెంటనే స్పందించి ఎంక్వయిరీ చేసి సదరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లుగా తెలియజేశారు.



# గొందిపల్లి రహదారి విషయం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం

**-జనసేన పార్టీ అరకు పార్లమెంట్ మెంబర్ గొర్లె వీర వెంకట్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ అక్టోబర్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయితీ గ్రామ పరిధి గొందిపల్లి గ్రామస్తుల పిలుపు మేరకు గడుతూరి పరమేశ్వరరావు, నాడెలి సత్యారావు ఆధ్వర్యంలో

జనసేన పార్టీ నాయకులు గ్రామ పర్యటనలో పాల్గున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామంలో నెలకొన్న అనేక సమస్య లను గ్రామస్తులు మాట్లాడుతూ ముఖ్యంగా మా గ్రామానికి రోడ్డు సమస్య ఉంది ఈ సమస్య వలన మేము నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్న చాలా ఇబ్బంది పడుతున్నాం . అనారోగ్యంతో అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయం లో హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళాలి అంటే సరైన రోడ్డు లేక అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితి. డోలు మోతలతో సుమారుగా ఐదు కిలోమీటర్ల వరకు తీసుకొని వెళ్ళాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నాం.

డ్రైనేజీ సమస్య త్రాగు నీటి సమస్య. కమ్యూనిటీ భవనం చివరి హౌసింగ్ బిల్లు కూడా అవ్వలేదు.ఇంకా అనేక రకమైన సమస్యలు మా గ్రామానికి ఉన్నాయి. మా సమస్యలను గత ప్రభుత్వ వైసీపీ పార్టీ నాయకులకు మా బాధను వినవించుకున్న సమస్యలను పరిస్కారం చేయటం లో పూర్తిగా విఫలం అయ్యారు. ఓట్ల కోసం వచ్చి మా గ్రామానికి అభివృద్ధి చేస్తాం అన్ని మాయమాటలు చెప్పి మా ఓట్లు తో గెలిపొందిన తరువాత. మా గ్రామానికి వచ్చి సమస్యల కోసం అడిగితెలుసుకున్న నాయకులె కరువయ్యారు.మా యొక్క సమస్యలను కూటమి ప్రభుత్వం అయినా పరిస్కారం చేయాలనీ పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ రోజు మా యొక్క సమస్యలను జనసేన పార్టీ నాయకులకు తెలియచేయాలనీ మా గ్రామస్తులంతా ఏకమై మిమ్మల్ని మా గ్రామానికి పిలవటం జరిగింది. ఏ పార్టీ నాయకులు కూడా గెలిచిన తర్వాత మా గ్రామానికి రాలేదు కానీ మా సమస్యల కోసం అడిగి తెలుసుకోవటానికి వచ్చిన జనసేన పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

జనసేన పార్టీ నాయకుడు గొర్లే వీర వెంకట్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకు కనీసం మీ గ్రామానికి అభివృద్ధి చేయలేదు మీ సమస్యలను గత ప్రభుత్వం నాయకులకు విన్నవించుకున్న పరిష్కారం చేయలేని పరిస్థితిలో ఉన్నారు అంటే గత ప్రభుత్వా నాయకులకు ప్రజలు సమస్యలు మీద పూర్తిగా అవగహన లేకపోవటం గ్రామాలకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోకపోవటం గ్రామంలో సమస్యలను చూసి చూడనట్టు ఉండటం చిన్న సమస్యలు కూడా ప్రజలకు చేసిపెట్టలేని పరిస్థితి లో గత ప్రభుత్వ నాయకుల పనితీరు. ఉచిత పథకాలతో మాయ మాటలు చెప్పి. మన గిరిజన ప్రాంతానికి అభివృద్ధి చేయటంలో పూర్తిగా విఫలం అయ్యింది, మీ గ్రామంలో ఉన్నా సమస్యల పరిష్కారం కోసం మేము మా వంతుగా కృషి చేయటానికి ప్రయత్నిస్తాం. అలాగే కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టీ ఐనా అభివృద్ధి చేయించుకుంటాం.జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఆశయాలను నెరవేర్చడానికి మా జనసేన పార్టీ మండల నాయకులంతా కలిసి గ్రామ గ్రామానికి పర్యటన చేస్తున్నామని. గ్రామస్తులకు చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లే,వీర వెంకట్ జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్,కొయ్యం,ఇమ్మానుయేల్,(సిద్దు)బూత్ కన్వీనర్. గడుతూరి పరమేశ్వరావు. నాడేలా.సత్యారావు. (ఆర్గనైజింగ్ కార్యదర్శి) మోట్టడం,వెంకటేష్ యూత్ అధ్యక్షులు. పాంగి చంటిబాబు. వంతల,రాజు. మరియు గ్రామ పెద్దలు దేశగిరి పొట్టిపడాల్ కొడబల,బాలరాజు బచ్చేల,పెద్దబ్బాయి.కె.రామకృష్ణ,కె వెంకటేష్ దేశగిరి సుభద్ర సల్మితి రేణుక తదితరులు పాల్గొన్నారు

